

# పెద్దలకు మాత్రమే

## దిల్

బొంపెల్లి పద్మ

### హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరైపోతాయి

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కాగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

## సెంటర్ సెన్సేషన్

'ప్రేమలెన్ని రకాలు సారూ...?!'

'ప్రేమలెన్ని రకాలేమిటి అడ్డగాడిదా... ప్రేమంటే ప్రేమే...!!'

* * *

ఆ — అమ్మాయి...

గభాల్న వొచ్చి పడింది నా జీవితంలోకి...

రోజుల్ని జిగేల్మనిపించింది... నరాల్ని మెలిపెట్టేసింది... అస్సలావిడ రావడమే ఉరుములేని పిడుగులా వొచ్చిపడింది...!

ఉద్యోగంలో చేరిన కొత్తల్లో — అద్దెకున్న డాబా పైపోర్షన్ తాలూకు కిటికీలోంచి కిందకి చూస్తే పచ్చపచ్చగా కన్పించేవాళ్ళు ఆ వీధిలోని ఆడాళ్ళు... యవ్వనం మొదటి దశలో ఉన్నవాణ్ణి కావడంమూలానేమో అందరూ అంతో ఇంతో కాస్తంత 'ఇది'గా... అందంగా కన్పించేవాళ్ళు... అదిగో... అప్పుడే... నా చూపులెపుడూ...వో — పిల్ల తాలూకు 'పర్సనాల్టి' వెనకాలే పరిగెత్తేవి.

కాడమల్లె తొడిమెలా నిటారుగా ఉన్న ఆ —అమ్మాయి రోడ్డు మీద తిన్నగా ఎప్పుడూ నడిచేది కాదు... ఏదో ఒహటి నవులుకొంటూ... ఏదో ఒహటి ఎగరేసుకొంటూ... రోడ్డు మీది రాళ్ళని తన్నుకొంటూ... పుస్తకాల సంచీని మెడ వెనకాలకి జార్చేస్కొని ఉరుక్కుంటూ కన్పించేది... ఎప్పుడన్నా పైకి చూస్తే నేను కన్పించేవాణ్ణి గుడ్లప్పగిచ్చి... గోడమీది బల్లిలా...! అప్పుడు మాత్రం వేళ్ళని పైకిలేపి చిన్నగా కదిలించేది...

"ధయిర్యవుంటే లోపలకొచ్చి మాట్లాడాదా...!" ఆశగా అడిగాను... మొదట్రోజు...

"అప్పర్లీకు ధయిర్యవుందా నాతో మాట్లాట్టానికి..." వెక్కిరింపుగా నాలుకని... ఎర్రెర్రని నాలుకని బయటపెట్టి... తలెగరేస్తూ వెళ్ళిపోయింది.

"సీరియస్‌గా మాట్లాడాలి...'

ఎదురుగ్గా వెళ్ళి అడిగాను. రెండో రోజు...

"ఎప్పుడు సీరియస్‌గా ఉండాలో... ఎప్పుడుండకూడదో...?! అద్దెల్సా ముందు నీకు... మాట్లాడేప్పుడు సీరియస్‌గా ఉంటాట్ట... వ్వె...వ్వె... వ్వె..." టీజింగ్‌గా నవ్వి.

ఛెంగ్‌న వెళ్ళిపోయింది... తల గోక్కున్నాన్నేను...!!

"ఏం మాట్లాడ్తావో... మాట్లాడు..." వొచ్చి కూర్చుంది. ఇంకో రోజు...

పడుకున్నవాణ్ణల్లా జివ్వ్‌మని లేచి కూర్చొని తనని పైకంటా చూశాను.

విరజాజి మొక్కలా గుబురుగా కన్పించింది.

బరాణీ తీగలా వంకీలు తిరిగినట్టనిపించింది.

"పేరేంటో?"

"నీదా... నాదా..." నవ్వి "బ్రూక్‌షీల్డ్" చిత్రంగా కళ్ళార్పింది

"నవ్వు చూసి మార్లిన్‌మన్రో అనుకొన్నానే..." అన్నాన్నేను.

"అవును... చిన్నప్పుడు మార్లిన్... ఇప్పుడు బ్రూక్... ఎందుకో చెప్పుకో...!!"

అంటో బయటగ్గెంతింది... అర్థమయ్యింది నాకు... 'అల్లరి పిల్ల' నవ్వుకొన్నా....!

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ
రెండో పేజీ చదువుతున్నారు.

ఎప్పుడూ చుడీదార్లలో కన్పించేది... ఆ రోజు వోణీ వేస్కొంది.

తన మీద నా చూపుల్ని పారేసుకున్నాను. జాకెట్ కీ... లంగాకీ... మధ్యలో... పచ్చని... పసుప్పచ్చని నడుము. సిల్కీ వోణీలోంచి అస్పష్టంగా అందాలు... అప్పట్నుంచి తర్వాతర్వాత నాకర్థమయ్యిందేంటంటే ఆ – అమ్మాయి మండేదో నేనాశిస్తున్నాని... దానికి నేనే పేరూ పెట్టలేదు... ఆ విషయం అర్థమయ్యిందగ్గర్నుంచి తనతో వేరే తరహాలో మాట్లాట్టం మొదలేశాను.

"నీ ఎత్తెంత?" అడిగానో రోజు...

"5 –6"

"మరి బరువో?"

"నలభై ఎనిమిది కేజీలు..."

"మరి... మరి...' మధ్యలోనే ఆగిపోయింది నా సందేహం.

"ధయిర్యవుంటే కనుక్కో...' అల్లరిగా నవ్వింది.

తన కళ్ళలోకి చూశాను. మెస్మరైజ్ చేస్తున్నట్టుగా ఆ కళ్ళు... గుండె చిన్నగా వొణికినట్టయ్యింది. .. లేచి నించున్నాను. తనవైపు అడుగేసి భుజాన్ని గట్టిగా పట్టుకొన్నాను. మొహాన్ని దగ్గరకు లాక్కున్నాను... ఆ మైమరపులోనే గభాల్న నా పెదాల్లోంచి జారిపడ్డయ్ మూడు పదాలు 'ఐ లవ్ యు'.

ఇంకా ఎడ్వాన్స్ అవబోతూంటే "విల్ పవర్ ఉండాలోయ్" వెనక్కి నెట్టి వెళ్ళిపోయింది.

"ఉఫ్..." నిస్సత్తువగా కూలబడిపోయాను.

పిడికిలిని గోడకేసి బలంగా కొట్టుకున్నాను.

"మాంచి అందగత్తెని చూసి పెళ్ళి చేస్కోవాలనుకొంటున్నా...' ఉక్రోషంగా అన్నానో రోజు...

"ఏం...?"

"నువ్వా ఉన్నావ్ ఎందుకూ. .. వో.. ముద్దా... ముచ్చటా... ఏవన్నానా?" మొహం ముదుచుక్కూర్చున్నాన్నేను.

"నీకు ముద్దేగా కావాలి... ఇదిగో" అంటూ గాల్లోకి "వ్చ్..." అంది. "మరి ముచ్చటైతే... ఆ... మైనే ప్యార్ కియా'లో 'దిల్ దీవానా' పాటప్పుడు సల్మాన్ పాంట్ లోకి కప్ప వెళ్లినప్పుడు చూడాలి... సల్మాన్ యాక్షన్... అబ్బ... సూపర్బ్..." విరగబడి నవ్వుతోంది.

"ఫోజులకేం తక్కువలేదు... అసలు వెళ్ళు ఇక్కణ్నుంచి... టైం వేస్ట్"

"టైం వేస్టా... ఏ విషయంలో...?"

"అన్నిటికీ..."

"అయితే... రా..." అంటూ, నా కాలర్ని పట్టుకొని లోపలికి లాక్కెళ్ళింది.

తన మౌనం నా కంగీకారమయ్యింది.

తన పచ్చటివొళ్ళు నన్ను దేకపరిచింది.

మధ్యలో తలెత్తి చూశాను. కళ్ళు తడిగా అన్పించినయ్.

"ఏడుస్తున్నావా రశ్మీ..."

"ఏడ్వడమెందుకూ...!"

ఎదురు ప్రశ్నేసింది.

మంచు కప్పుకుపోయిన 'వాల్కెనో' బద్దలయి లావాలా మారిపోయింది.

కొద్ది నిమిషాలు...

నరాలిప్పుడు తేలిగ్గా అయిపోయినయ్.

తన తలని గుండెల మీదకి చేర్చుకొని... నెమ్మదిగా నివురుతూ అడిగాను.

"బాధగా లేదూ... శీలం పో



ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ
మూడవ పేజీ చదువుతున్నారు.



యుందని" అప్పు తెలుగు...

"పిచ్చి సూర్యం... తెలుగు సిన్మాలు బాగా చూస్తున్నట్టున్నావ్. జరిగిందాంటో నువ్వెంతో... నేనంతే" తేలిగ్గా నవ్వేసింది.

"ఏదన్నా అయితే... నీకు..." నగమ్మాటలొదిలేశాను.

"ఏమవుద్దేవి... అయితే...గియితే... వో బుల్లి సూర్యం పుట్టుకొస్తాడు... అంతేగా...!

"మైగాడ్..." గుండెలు గుభిల్లుమన్నాయి. నరాల రాపిడి నన్ను తొందరచేసింది. ఊబిలో ఇరుక్కుపోయాను. అసలా అమ్మాయిని పెళ్ళి చేస్కునే ఉద్దేశం లేదు నాకు... నాకొచ్చే లక్షలమీద చాలా ఆశలున్నాయ్... ఇప్పుడు... ఈ

పిల్లకి ఏవన్నా అయ్... 'పెళ్ళి చేస్కోమని' నెత్తిమీద కూర్చుంటే ... చెమటలు పట్టేసినయ్.

"ఏవైంది సూర్యం..." ఆత్రంగా అడుగుతోంది రశ్మి.

"ఏం లేదు. కాస్సేపు నన్నొంటరిగా ఉండనిస్తావా?" నా గొంతులో తెలియని మార్పు...

"సరే..." వెళ్ళిపోయింది.

అప్పణ్ణుంచి... మొదలయ్యింది నాలో భయం... రశ్మి చూపించే ప్రేమ...

రశ్మి తాలూకు ప్రవర్తన నన్ను విపరీతంగా భయపెట్టేవి.

నేనెప్పుడన్నా ముభావంగా ఉంటే "మాట్లాడు సూర్యం..." అంటో చక్కిలిగిలి చేసేది... పెదవులతో అల్లరి పెట్టేది... చేతుల్తో ఎక్కడెక్కడో తడివేది... మావూలే... ఐస్ బ్లాక్ కరిగిపోయేది...!

ఏ — అర్ధరాత్రప్పుడో హఠాత్తుగా వొచ్చి తలుపు తట్టేది.

"ఇప్పుడొచ్చావేం... " చిరాగ్గా అడుగుతుంటే... నా కోపాన్నేమాత్రం పట్టించుకోకుండా తలుపు వెనకాల్నుండి తొంగి చూస్తూ "నిన్ను చూడాలన్పించింది... వొచ్చేశాను...' అనేసి వెళ్లిపోయేది.

వో — రోజు... రాత్రి ... ఒకటయ్యిందేమో... అప్పుడొచ్చింది. "నేనింట్లో గొడవ పెట్టుకొని వొచ్చేశాను. రేపు ఊరెళ్ళిపోతున్నాను. ఈ రాత్రికి నన్ను నీ దగ్గర ఉండనిస్తావా?" జాలిగా అడిగింది. ఎదిరింటి వాళ్ళు చూస్తారేమోఅన్న అనుమానంతో అటు చూస్తూ...

"వొద్దు... బాగోదు... నీ మంచి గురించే చెప్తొంటు... ఇంటికెళ్ళు... పెద్దాళ్ళు ఏదో అంటారు... అంతమ్మాత్రాన... ఇల్లొదిలేసి వొస్తావా? ఇంటికెళ్ళి పడుకో..." తడబడ్తున్న నా — మాటల్లో నా గురించిన భయవే ఎక్కువ. రశ్మి ఇక్కడే ఉంటే రేపు పొద్దున్నే వంటావిడ, పాలావిడ వొస్తారు. రశ్మిని చూస్తే...! ఆలోచిస్తూనే... 'ఎట్లాగూ... వెళ్తున్నావ్‌గా... అయిదు నిముషాలుండెళ్ళు..." పక్కకి జరిగాను. వొచ్చి కూర్చుంది భుజం చుట్టూ చెయ్యేసి మొహంలోకి చూశాను. కళ్ళు పీక్కుపోయినయ్.

'అన్నం తిన్లేదా...?!' అడిగి జవాబు వినకుండానే... తనని దగ్గరికి లాక్కున్నాను...

మళ్ళీ ఎప్పుడొస్తుందో... నా ఆత్రం నాది...! తర్వాత వెళ్ళిపోయింది....

పొద్దునే తలుపు చప్పుడుకి మెలుకువొచ్చి చూశాను... ఎదురుగా రశ్మి...

'అరే ఇదేవిటే... ఎక్కడున్నావ్ ఇంతసేపూ...'

'హాస్పిటల్ పక్కన మోరీ మీద...'

బయటంతా మంచు... చలి... ఆ రాత్రంతా... ఒక్కత్తీ...

వెంటనే చిరాగ్గా మారిపోయి. 'నీకు బుద్ధిలేదు... ఇప్పుడైనా ఇంటికెళ్ళు...' ఎదురింటి ముసలావిడ చూస్తోంది... వెళ్ళు...' తలుపేసుకొన్నా...

రశ్మి వెళ్ళిందనడానికి గుర్తుగా ఆ వీధిలోని గోలంతా మాయమైపోయింది.

గమ్మత్తేవిటంటే... తెల్లార్నుంచి రశ్మిని చూడాలని గుండె కొట్టుకోవడం మొదలెట్టింది...

## ఈ పేజీతో సెంటర్ సెన్సేషన్ కథ అయిపోతుంది. చదవడం అయిపోగానే (అవసరం అనుకుంటే) దాచేసుకోండి

ఆ వొంటి తాలూకు పరిమళం నన్నింకా అంటిపెట్టుకొని ఉన్నట్టే అన్పించింది...

ఆ శరీరపు వెచ్చదనం నన్నింకా కాలుస్తూనే ఉంది...!

నానా రకాలుగా అల్లరి చేసిన పెదాలు... 'టెంప్టేషన్'తో విచ్చుకొన్న కళ్ళు...

మెత్తటి వొళ్ళూ... ఇవన్నీ గుర్తొచ్చి... రాత్రిళ్ళు నిద్ర కరువైపోయింది....

ఆ బాధను తట్టుకోలేక చీకటి బజార్లట్టుకొని తిరిగాను... అయినా... రశ్మి... రశ్మే...!

పిచ్చిపిచ్చిగా రోడ్లమ్మట తిరిగాను... రశ్మి నాక్కావాలన్పించింది..

అంతే...

ఎన్నాళ్ళో ఆలోచించి వో నిర్ణయానికొచ్చాను... నాకు తెల్సు ఆ విషయం తెలిస్తే రశ్మి గెంతుతుంది....!

ఆ రోజు రోడ్డు మీద తలొంచుకొని నడుస్తున్న వాణ్ణల్లా... చటుక్కున తలెత్తి చూశాను... ఎదురుగా రశ్మి... చేతులూపుకొంటూ... 'రశ్మి...' వేగంగా వెళ్ళి తన చెయ్యందుకున్నాను... 'ఏయ్... ఇది రోడ్... అందరూ చూస్తారు... బాగోదు... నాక్కాదు... నీకే...!' విదిలిచ్చుకొంది.

'ఏం కాదు.... రూంకి వెళ్దాం రా...' లాకెళ్ళాను....

'నువ్వెంతలా గుర్తొచ్చావో తెల్సా...?!'మెడవొంపులో మొహం దాచుకొన్నా...

'ఊష్'... చిన్నగా నవ్వింది...

'ఐ లవ్ యు...!'

'థాంక్యూ...'

'ఐ వాంట్ యు...!'

'థాంక్యూ...'

'ఐ కాంట్ లివ్ వితవుట్ యూ...!'

'థాంక్యూ...'

'నిన్ను పెళ్ళి చేస్కొంటా...!'

'........'

'అసలేవిటి నీ ఉద్దేశం... ఏమాట్లాడవ్... ఎప్పుడు మన పెళ్ళి...'

'నో...' గట్టిగా అరిచింది రశ్మి... 'నాకు మనస్తత్వాల్ని విశ్లేషించి మాట్లాడ్డం చేతకాదు సూర్యం... కానీ... నీ గురించి మాత్రం కొంచెం చెప్పగల్ను... ఒక మనిషిని ప్రేమించినప్పుడు... ఆ మనిషి బలహీనతల్ని కూడా ప్రేమించాలని ఎవడన్నాడో తెలీదు కానీ.. నేవలాగే ప్రేమించాను... కానీ.. నువ్... నా శరీరాన్ని ఇష్టపడ్తున్నావ్... నేనిచ్చే సుఖాన్ని ప్రేమిస్తున్నావ్... ఈ శరీరపు వొంపులు ఎన్ని రోజులుంటే అన్ని రోజులూ ప్రేమించగలవు... నన్ను... తర్వాత...!'

'ఏంకాదు...' సమర్థించుకోబోయాను...

'వొద్దు... ఒప్పుకో... ప్లీజ్... ఈ రశ్మిని రశ్మిలాగే ఉండనివ్..' ఏడుస్తోంది...

తర్వాత అదే నవ్వులో... అలాగే లేడిపిల్లలా గెంతుతూ వెళ్ళిపోయింది...

నేనెప్పుడూ ఓడిపోయాను తన ముందూ...


ఇప్పుడూ అంతే...

'ప్రేమలెన్ని రకాలు... సారూ...?!'

'రెండు రకాలు...' లవ్‌తో కూడిందొక్కటైతే...

లస్ట్‌తో కూడిందొకటి...!!

వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ *



నిద్ర

"ఈ రాత్రి కోసమని ఎన్నో రాత్రులు నిద్రలేకుండా గడిపాను పద్మా" శోభనం గదిలోకొచ్చిన భార్యతో పరవశంగా అన్నాడు శ్రీనివాసులు.

"అందుకని ఇప్పుడు కొంపదీసి గుర్రుపెట్టి నిద్రపోరుకదా?" కంగారులో గభాల్న అడిగేసింది పద్మ.

—పద్మశ్రీ (మాణిక్యారం)



పెంపకం

భారత క్రికెట్ టీమ్ ఒకప్పటి క్యాప్టెన్ మన్సూర్ అలీఖాన్ పటౌడీ.

పటౌడీ, షర్మిలాల పుత్రరత్నమే 'సైఫ్'

కొడుకుని తనలాగే మంచి క్రికెటర్‌ని చేయాలని పటౌడీకి ఉండటం సహజం...

మరి... సైఫ్... క్రికెటర్ అవుతాడో... సినిమా హీరో అవుతాడో... క్రికెట్‌కన్నా... సినిమా హీరో అవాలనే సైఫ్ కోరిక. తల్లి పెంపకం కదా... సహజం.

—వింజమూరి కృష్ణమూర్తి

